# చీకటి వెన్నెల

- గోగుమళ్ల కవిత

''కాంట్ యూ స్టాప్ అబ్యూసింగ్ మై ఫియాన్సీ?'' అతను కోపాన్ని అదుపు చేసుకోలేక గట్టిగా అరిచాడు. చేతిలో బిగుసుకున్న రిసీవర్ సన్నగా వణుకుతోంది, అతని ఆవేశాన్ని ప్రతిబింబిస్తూ. అతని ప్రతిస్పందనకు ఏమాత్రం తొట్రుపడకపోగా పెదవులపై చెదరని చిరునవ్వుతో, తనదైన శ్లాంగ్‌తో చెప్పుకుపోతోంది, రిసీవర్ అవతలివైపునున్న తీయని కంఠం.

''కమాన్ మ్యాన్! ఐయామ్ నాట్ అబ్యూసింగ్... ఐయామ్ జస్ట్ టెల్లింగ్ ది ట్రూత్ ఎబౌట్ యువర్ ఫియాన్సీ!'' చివరి పదాన్ని సాగదీసి పలకడంలో వ్యంగ్యం తొంగి చూస్తోంది. అలా చెప్పడంతో అతని కోపం మరింత పెరిగాలి. అది ఆవేశమై గుండెను మండించి, అతన్ని విచక్షణ మరిచేలా చేయాలి. ఆ స్థితిలో త్రోవ తప్పిన మనసును మచ్చిక చేసుకుని చేజిక్కించుకోవాలి. ఉరకలేసే నది గట్టును తెగ్గొట్టి తనవైపునకు మళ్లించుకుని తనలో కలిపేసుకునే ప్రయత్నంలో ఉందామె.

''నో... నువ్వు అబద్ధం చెబుతున్నావు. నేను నమ్మను.''

ఇప్పుడతని గొంతులో ఆవేశం స్థానే ఆవేదన చోటుచేసుకుంది. ఆ కాస్త మార్పు ఆమెకి అడ్వాంటేజ్ అయింది. వేడెక్కిన మనసు మీద గురి చూసి మాటల సమ్మెటలేస్తూ తనకనుగుణంగా అతన్ని మలచడం మొదలెట్టిందామె.

''మనసు పడి మనువాడదామనుకున్న అమ్మాయి ప్రవర్తన మంచిది కాదని తెలిసినప్పుడు ఏ మగాడు మాత్రం ఆ నిజాన్ని తట్టుకోగలడు? ఐ కెన్ అండర్‌స్టాండ్ యువర్ సిట్యుయేషన్. కానీ నువ్వు బాధపడినంత మాత్రాన ఆ నిజం అబద్ధమైపోదు. నీ గర్ల్ ఫ్రెండ్, అదే నీరజ.. నీరజాక్షి చేస్తున్న ఘనకార్యాలు తెలుసుకోవాలంటే...'' కొద్ది క్షణాలాగి చెప్పిందామె. ''నాదగ్గర ప్రూఫ్స్ కూడా ఉన్నాయి.''

మనసులో ఏ మూలో మిగిలివున్న కాస్త నమ్మకం ఆ మాటలతో కరిగిపోవడం ప్రారంభించి తొట్రుపడుతున్న గొంతుతో అడిగాడతను. ''విల్ యు...విల్ యూ షో మి?'' తన పర్సనల్ లైఫ్ మీద పట్టు సాధించిన ఆ అపరిచితురాలి ముందు ఫీలవుతూ వాక్యం పూర్తిచేయలేకపోయాడతను.

''ష్యూర్! ఈరోజు సాయంత్రం సరిగ్గా తొమ్మిది గంటలకు హోటల్ మూన్‌లైట్‌లో తన రెగ్యులర్ కస్టమర్‌ని కలవబోతోంది నీరజ.''

''నీరజ గురించి ఈ విషయాలన్నీ నీకెలా తెలుసు? ఇదంతా నాకెందుకు చెప్పాలనుకుంటున్నావు?''

''బికాజ్ ఐ లవ్ యు మ్యాన్! ఐ లవ్ యూ విత్ ఆల్ మై హార్ట్'' మళ్ళీ అదే అంతులేని ప్రేమను పలికిస్తూ చెప్పిందామె.

ఎన్నోసార్లు ఆమె నోటివెంట విన్న అదే మాట పునరావృతమవడంతో అతను మౌనం దాల్చాడు. కొద్దిసేపు ఇద్దరిమధ్యా నిశ్శబ్దం చోటుచేసుకుంది. మళ్ళీ ఆమే మాట్లాడడం మొదలెట్టింది.

''అమెరికాలోని అట్లాంటా నుండి కారు యాక్సిడెంట్‌లో చనిపోయిన నా తల్లిదండ్రుల జ్ఞాపకాలకు దూరంగా ఇండియా వచ్చిన నేను, నీరజతో నిన్ను చూసిన మొదటిసారే ప్రేమలో పడిపోయాను. సరిగ్గా అప్పుడే నా పుట్టుకకు అర్థం తెలిసింది. నిన్ను సొంతం చేసుకోవడమే నా జీవిత ధ్యేయంగా ఆ క్షణమే నిర్ణయించుకున్నాను. అందుకే నీముందు పతివ్రతలా నటిస్తూ, నిన్నూ నీ ఆస్తినీ తనవిగా చేసుకోవాలనుకున్న ఆమె నిజస్వరూపాన్ని నీకు తెలియజేసి నీ కళ్ళు తెరిపించాలనుకున్నాను.''

ఆమె చెబుతున్నది మౌనంగా వింటున్నాడు. చేజారి బద్ధలైన మనసును కూడదీసుకోవాలో, చేయందిస్తున్న ముదితకు చేరువవ్వాలో తోచనివ్వని మానసిక అసమతౌల్యంలో కొట్టుమిట్టాడుతున్నాడతను. మళ్ళీ మాటల సమ్మెటలతో విజృంభించిందామె.

''ఒక్క విషయం చెప్పనా అర్జున్! పరీక్షల్లో మన ఆన్సర్ రాంగ్ ఛాయిస్ అయితే పరీక్ష ఫెయిలవుతాం. కొంతకాలం బాధపడిన తరువాత సప్లిమెంటరీలో ఆ తప్పు దిద్దుకుని పాసవుతాం. కానీ పెళ్లి అలాంటిది కాదు. ఒకసారి రాంగ్ ఛాయిస్ అయిందంటే ఇక అంతే! జీవితాంతం, చేసిన తప్పు కళ్లముందు కదులుతూ మనుగడ నరకం చేస్తుంది. సో, ఛాయిస్ ఈజ్ యువర్స్!'' ఫోన్ డిస్కనెక్ట్ అయింది.

చెదరిన మనసు అతన్ని ఆలోచన...
నెట్టేసింది. లోతుకు వెళ్ళేకొద్దీ అత...
పరిచయం ప్రేమ, తామిద్దరు ఏకా...
సందర్భాలు, వర్షం వెలసిన సా...
చివర రోడ్డువారగా ఆపిన కారులో తా...
నీరజను దగ్గరకు తీసుకుని ఆమె పెద...
బోయినప్పుడు, వద్దని బ్రతిమలాడి. ...
మించబోయిన తన ఉద్రేకానికి ఒకే ఒక ...
కళ్ళెం వేసి... చేత్తో కుడిచెంప తడుముకు...

తలమునకలయ్యే ప్రేమలో వున్నా, పెళ్లికి ...
అడ్డంకి లేకపోయినా, ప్రేమను శరీరం ద్వా...
చేసేంత స్వతంత్రం తనకెప్పుడూ ఇవ్వని నీరజ. ...
నీచంగా హీనంగా దిగజారి, వంచన చే...
వాస్తవం అతని కళ్లను తడిచేసింది. కొలకులు ...
కన్నీరు మనసులోని ప్రేమనూ తుడిచేసింది.

• • •

రోడ్డు మలుపులో కారు పార్క్ చేసి, హోటల్ మూ...
లైట్ ఎదురుగా వున్న చెట్టు నీడన నిలబడి వున్నా...
అర్జున్. అప్పుడతని చేతి గడియారం సరిగ్గా రా...
తొమ్మిదిగంటలు చూపిస్తోంది.

'ఈరోజు సాయంత్రం సరిగ్గా తొమ్మిది గంటల...
హోటల్ మూన్‌లైట్‌లో తన రెగ్యులర్ కస్టమర్‌ని కల...
బోతోంది నీరజ' పల్లవి హస్కీ వాయిస్ అతని చెవుల్లో
ధ్వనించింది. అంతలో ఓ ఆటో హోటల్ మెయిన్‌గేట్
ముందు ఆగింది. అందులో నుండి దిగిన అమ్మాయి...
హ్యాండ్ బ్యాగ్ తెరిచి చిల్లరిస్తోంది.

''ఆమె.. ఆమె.. ఆమే నీరజ.. నా నీరజ..'' అతని
హృదయం బాధతో ఆక్రోశించింది. హఠాత్తు...
ఏదైనా ఉపద్రవమొచ్చి తనని అక్కడికక్కడే, అప్పటిక...
ప్పుడే మాయం చేసుకెళ్తే బావుండుననుకున్నాడతను...
క్రితం పుట్టినరోజునాడు, తానెంతో ఇష్టపడి ప్రెజెంట్
చేసిన అదే కుంకుమరంగు చీరతో, తలనిండా
పూలతో హోటల్లోకి అడుగులేస్తున్న ఆమె రూప...
క్రమేపీ అతని కళ్లతోపాటు హృదయం నుండి కద...
దూరమై మాయమైపోయింది.

• • •

ఆ దెబ్బ నుండి కోలుకోవడం అతనికి అసాధ్యంగా
ఉంది. సరదాలు తగ్గించి నిశ్శబ్దపు ఇనుప పరదా...
మధ్య మౌనంగా బాధననుభవిస్తున్న అర్జున్‌ని ...
సాడు మురళి. హార్వర్డ్ యూనివర్శిటీలో అడ్వాన్స్‌డ్
సైకాలజీలో రీసెర్చ్ చేసి తిరిగొచ్చిన ఆ స్నేహితుడిక...
అర్జున్ మానసిక వేదనను అర్థం చేసుకోవడానికి అ...
సమయం పట్టలేదు. జరిగింది తెలిసాక, అంతటిత...
ఆగకుండా అర్జున్ చూసినట్టు చెప్తున్న స్థలాలకు వె...
నీరజ ఫోటో చూపించి వివరాలడిగి, అంతటి చే...
వాస్తవాలకు రూపకర్త అయిన నీరజను క్షమించలేకపో...
యాడతను. స్నేహితుడి కాబోయే భార్యగా ఆమెపై
పెంచుకున్న గౌరవం స్థానే ఇప్పుడతనిలో అ...
చోటుచేసుకుంది.

• • •


విలాసవంతమైన జీవితంలో కృత్రిమమైన ఆప్యాయతల విష సముద్రంలో నీరజ ప్రేమామృత బిందువు. అర్జున్‌ని మురిపిస్తూనే ముంచేసి చంపేసింది. పెదవుల మధువుకి, మనసు మరణానికి దగ్గరవుతున్న సమయంలో మళ్ళీ అదే మత్తెక్కించే గొంతు, అంతే తీయగా పదే పదే వినిపించడం మొదలెట్టింది.

ఓ ప్రక్క నీరజతో అతని పెళ్ళింకా శుభలేఖల దగ్గరే ఆగి వుంది. స్నేహితురాలి పెళ్ళికోసం పొరుగు రాష్ట్రం వెళ్ళిన నీరజతో తెగతెంపులు చేసుకునే సందర్భం అతనికింకా రాలేదు. మరోపక్క తన వెనుక జరుగుతున్న ఘోరాన్ని కళ్ళముందుంచిన అపరిచితురాలు, ప్రతిఫలంగా మనసును బదులివ్వమంటోంది.

మానిన గాయం స్థానంలో కొత్త చర్మం పెరిగి మచ్చను మాయం చేసినట్టు పల్లవితో పెరుగుతున్న పరిచయం క్రమేపీ నీరజ జ్ఞాపకాలనూ కరిగించివేస్తోంది. అయితే.. అంతమాత్రాన పల్లవి ప్రేమను అంగీకరించి హృదయాన్ని పరిచేసే మనస్తత్వం కాదతనిది.

తన మేలు కోరిన ఆ అపరిచితురాలిని ప్రత్యక్షంగా కలవడంలో తప్పు లేదనిపించిన అర్జున్, ఆ విషయాన్ని మురళి ముందు వెల్లడి చేసాడు. వంచనకు గురికాబోయిన స్నేహితుడ్ని ఆదుకున్న ఆ ప్రేమికురాలిని తానూ చూడాలనుకుంటున్నట్లు చెప్పాడు మురళి.





ఫలితంగా ఆ మరుసటి రోజు సాయంత్రం వాళ్ళిద్దరూ రెస్టారెంట్‌లో పల్లవి రాకకోసం ఎదురుచూస్తూ కూర్చుని వున్నారు.

అంతలో అక్కడికి అడుగుపెట్టిన పల్లవి మసక వెలుతురులో వాళ్ళిద్దరినీ వెతుక్కుంటూ సమీపించి ''హలో'' అంటూ గ్రీట్ చేసింది.

క్యాండిల్ వెలుగు, కూర్చున్న ఆమె ముఖంపై ప్రతిఫలించడంతో ఆ స్నేహితులిద్దరూ ఒక్కసారిగా షాక్‌కు గురై నోటమాట రాక అలాగే చూస్తుండిపోయారు. వత్తయిన జడ స్థానంలో, భుజాల మీదకు రింగులుగా జారిన జుట్టు, చీరకట్టు బదులు లెదర్ స్కర్ట్, జాకెట్, హైహీల్ షూస్, హస్కీ వాయిస్... మినహా పల్లవికీ, నీరజకీ పోలికల్లో ఆవగింజంత తేడా లేదు. అవేకళ్ళు! అంతే ఒడ్డూ పొడుగూ!!

''హలో... యు బోత్ ఆర్ ఓకే?'' కన్నార్పకుండా చూస్తున్న వారిద్దరి ముఖాలముందు చిటికెలేస్తూ అర్జున్‌నే సూటిగా చూస్తూ అడిగిందామె.

అవేకళ్ళు.. వెన్నెల పరుచుకున్న వాకిళ్ళలా, విశాలంగా, చల్లగా.. మౌనంగా ఊసులాడిన సందర్భాలెన్నో.. బాసచేసిన అనుభూతులెన్నో.. నీరజా.. నీరజ జ్ఞాపకాలతో మనసంతా నిండిపోయి, అచ్చు అలాగే కన్పిస్తున్న ఆమెను అదే పేరుతో పిలవబోయాడు అర్జున్.

ఆమెనే ఆపాదమస్తకం పరిశీలిస్తూ పల్లవి, నీరజల మెంటల్ పర్సనాలిటీలను మనసులోనే బేరీజు వేసుకుని అప్పటికప్పుడే ఓ నిర్ధారణకి వచ్చేసిన మురళి, అర్జున్ చేతిని నొక్కి అతన్ని స్పృహలోకి రప్పించాడు.

ఆ తరువాత వాళ్ళు గడిపిన ఆ గంటలో పల్లవిని పూర్తిగా అర్థం చేసుకున్నది మురళి ఒక్కడే. పల్లవిని, ఆమె వ్యక్తిత్వాన్ని, మనస్తత్వాన్ని క్షుణ్ణంగా అవగాహన చేసుకున్న మురళి, ఆలస్యం చేసేకొద్దీ అపాయానికి చేరువయ్యే అవకాశం ఉందని గ్రహించి, వెంటనే రంగంలోకి దిగి తన వ్యూహానికి అవసరమైన ముఖ్య వ్యక్తిని కలుసుకున్నాడు.

అతని పేరు జార్జి. హ్యూమన్ సైకాలజీని కాచి వడబోసి.. పిచ్చివాళ్ళు, దెయ్యం పట్టినవాళ్ళుగా ప్రపంచమంతా ముద్రవేసిన మానసిక రోగులను, తన వైద్యంతో మామూలు మనుష్యుల్ని చేసి, ప్రపంచ వ్యాప్తంగా పేరు తెచ్చుకున్న ఆ డెబ్బై ఏళ్ళ అమెరికన్, మురళి చెప్పినదంతా విని అతని అనుమానాన్నే బలపరిచాడు.

ఆ క్షణం నుండీ పనులన్నీ వాటంతటవే చకచకా జరిగిపోయాయి. అనుకున్న సమయం చేరువవడంతో మురళి అర్జున్‌ని తన కారెక్కించుకుని బయల్దేరాడు. నున్నని రోడ్డుపై మెర్సిడెజ్ మెత్తగా పరుగులు తీస్తోంది. నిశ్శబ్దం నెమ్మదిగా చిక్కబడుతోంది. ఆ నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ అడిగాడు మురళి.

''పల్లవి గురించి నీ ఒపీనియన్ ఏంటి అర్జున్?''

మౌనంగా కూర్చుని మేగజైన్ తిరగేస్తున్న అర్జున్, ఆ ప్రశ్నకు తల తిప్పి మురళి వంక చూసి సన్నగా నవ్వి చెప్పాడు.

''షి ఈజ్ బ్యూటిఫుల్... ఇంటెలిజెంట్!''

''ఇంకా!''

''ఆమెతో నాకున్న పరిచయంలో ఆమె గురించి నేను చెప్పగలిగినదంతే!'' ''పోనీ నేను చెప్పనా?'' అర్జున్ అంగీకారంతో పని లేకుండా చెప్పుకుపోతున్నాడు మురళి.

''పల్లవికి పట్టుదల, అంతకుమించిన మొండితనం కూడా ఉన్నాయి. తనకు చెందాల్సినది మరొకరి సొంతమయితే తట్టుకోలేని మనస్తత్వం పల్లవిది. తనకి ఇష్టమైనది తనదిగా చేసుకోవడం కోసం ఎంతకైనా తెగిస్తుంది. ఎంతటి ఘాతుకానికైనా ఒడిగడుతుంది.''

''నువ్వేం మాట్లాడుతున్నావో నాకు అర్థం కావడం లేదు మురళీ, పల్లవి గురించి. అసలా అమ్మాయి పరిచయం అయినప్పటి నుండీ నా లైఫ్ పజిల్‌గా తయారైంది. నన్ను వంచించిన నీరజ, అచ్చంగా ఆమెనే పోలిన పల్లవి. ఒక్క పరిచయంతోనే పల్లవి గురించి ఇలా మాట్లాడుతున్న నీతో సహా అందరూ వింతగా ప్రవర్తిస్తున్నారు. నా వెనుక నాకు తెలియనిదేదో జరిపిస్తున్నారు'' చేతుల్లో తల పెట్టుకుని మనసులోని బాధనంతా వెళ్ళగక్కాడు అర్జున్.


## పాలు మహిమ

నిండు నూరేళ్ళు చల్లగా ఉండు అని మనం ఎవరినైనా దీవిస్తాం! అయితే జపాన్‌లోని ఓ వృద్ధుడు ఇలా దీవిస్తే కోపం వస్తుందిట. ఎందుకో తెలుసా? ఇప్పుడతని వయసు 113 ఏళ్లు కాబట్టి. నూరేళ్ళు నిండిన నన్ను అలా దీవించవద్దని వార్నింగ్ ఇస్తాడట. నిజమే. అతన్ని అలా అనుకోకూడదు కదా. అయితే ఇతను తన 113 జన్మదినం మొన్ననే జరుపుకున్నాడుట. మీ ఆరోగ్య రహస్యం ఏమిటని అడిగితే నవ్వుతూ 'ఓ గ్లాసు పాలు మాత్రమే దాని సీక్రెట్' అని చెప్పాడుట. 'అందరూ తిన్నట్టే అన్నిరకాలూ తింటాను. ప్రత్యేకంగా ఓ గ్లాసు పాలు మాత్రం తాగుతాను' అని సెలవిచ్చాడుట.

## సర్జరీలు

సెక్స్‌మార్పిడి ఈ రోజుల్లో ఫ్యాషనైపోయింది. థాయ్‌లాండ్‌లో తక్కువ ఖర్చుతో సెక్స్‌మార్పిడి చేయించుకోవచ్చని మనందరికీ తెలిసిందే. అయితే లేటెస్ట్‌గా దక్షిణాఫ్రికాలో కూడా సెక్స్ మార్పిడి మొదలయింది. కారుచౌకగా అందాలను మార్చేస్తున్నారుట. సర్జరీ అండ్ సఫారీ పేరుతో అనేక కంపెనీలు ప్యాకేజీలుకూడా మొదలుపెట్టారు. విదేశీయులు హాయిగా అన్ని ప్రదేశాలు చూసేసి వచ్చేటప్పుడు సర్జరీలు చేయించుకుని వచ్చేస్తున్నారుట. ఎవరికీ తెలియదు కూడాను. ఇలా విదేశీ యాత్రలకని చెప్పి వెళ్లి చౌకగా సర్జరీలు చేయించేసుకుంటున్నారు. వెల్! మీకెవరికైనా ఇంట్రెస్టు ఉంటే అర్జంట్‌గా బయలుదేరండి.

- ప్రియ




''ఇంకొద్ది నిముషాల్లో నీ ప్రశ్నలన్నిటికీ సమాధానాలు దొరుకుతాయి. కూల్‌డౌన్..'' అతన్ని అనునయిస్తూ కారు వేగం పెంచాడు మురళి.

కొద్దినిముషాలకి ఓ ఇంటిముందు కారాపి అర్జున్‌ని ఆ ఇంట్లోని ఓ విశాలమైన సౌండ్ ప్రూఫ్ గదిలోకి నడిపించాడు మురళి. అక్కడ ఓ వ్యక్తి పక్కనే కళ్ళుమూసుకుని కూర్చున్న నీరజను చూసి, ఏదో అడగబోయిన అర్జున్‌ని మాట్లాడవద్దంటూ సైగజేసి సోఫాలో కూర్చోబెట్టాడు మురళి.

నీరజను హిప్నటైజ్ చేసి డీప్ ట్రాన్స్‌లోకి పంపించి ప్రశ్నలడగడం ప్రారంభించాడు సైకియాట్రిస్ట్ జార్జ్. కళ్లముందు జరుగుతున్న వాస్తవాన్ని ఆశ్చర్యంగా, అంతకుమించి ఆసక్తిగా చూస్తున్నాడు మురళి.

ప్రశ్నల పరంపర ప్రారంభమైంది.

''నీ పేరేమిటమ్మాయ్?'' అడిగాడు జార్జి.

''నీరజ!'' లోతుగా విన్పిస్తోంది ఆమె గొంతు.

''నువ్వెవరినైనా ప్రేమించావా?''

''అర్జున్‌ని ప్రేమించాను.''

''అలాగా! మరి ప్రేమించిన అతన్ని ఎందుకు మోసం చేస్తున్నావ్?''

''నేనెప్పుడూ అతన్ని మోసం చేయలేదు.''

''నువ్వు అబద్ధం చెప్తున్నావు. అతనితో ప్రేమ నటిస్తూనే మరో ప్రక్క ఫ్రెండ్ పెళ్లికి వెళ్తున్నానని చెప్పి, ఇక్కడే ఉండి చాటుమాటుగా విటులని కలుస్తున్నావు. యు ఆర్ ఎ ప్రాస్టిట్యూట్...కదూ!''

''అబద్ధం!'' నీరజ ముఖంలో ఆందోళన ప్రస్ఫుటంగా కన్పిస్తోంది.

''కాదు, నిజం. నువ్వు అమాయకురాలిగా నటిస్తూ అర్జున్‌ని మోసం చేసావు.''

''కాదు...నేనలాంటిదాన్నికాదు. కాదు...కాదు!''

ఇంగ్లీష్‌లో జరుగుతున్న వారిద్దరి సంభాషణను ఆశ్చర్యంగా వింటున్న అర్జున్, హఠాత్తుగా నీరజ మాట్లాడడం ఆపేయడంతో మురళి వంక చూసాడు.

జార్జి ఊహించిన మార్పు ఆమెలో ప్రారంభమవడంతో ఆమె వైపు చూడమన్నట్లు అర్జున్‌కి సంజ్ఞ చేసాడు మురళి.

నీరజ ముఖ కవళికలు వేగంగా మారిపోతున్నాయి. శ్వాస బలంగా పీల్చి వదులుతోంది. పెదవులు బిగబట్టిన ఆమె ముఖం పల్లవిని తలపిస్తోంది. పెదవులు విడివడి, మొదలెట్టిన నవ్వు క్షణాల్లో వికటాట్టహాసంగా మారింది. బిగ్గరగా నవ్వుతున్న పల్లవిలో ఇప్పుడు మచ్చుకైనా నీరజ లేదు.

''పల్లవీ!'' అనుమాన నివృత్తి కోసం పిలిచాడు జార్జి.

''యస్!'' విసురుగా తలెగరేసిందామె.

''నీకు... నీరజ ఎవరో తెలుసా?''

''నీరజ! డోన్ట్ మెన్షన్ దట్ నేమ్.

గర్ల్!'' విసుగ్గా చెప్పినా అందులో

తోంది.

''ఓకే...ఓకే.. ఆమె అంటే

అసహ్యం?''

''లైఫ్‌లో దేన్నీ ఎంజాయ్ చేయడం

అసలు ఎంజాయ్‌మెంట్ అంటే అర్థం

బండరాయి.. ప్రేమ, కట్టుబాట్లు అంటూ

ఎలాంటి సుఖాలు లేకుండా చేసింది''

సంకోచించకుండా చెప్పుకుపోతోందామె.

''నో.. నో.. యు ఆర్ మిస్టేకెన్ పల్లవీ!

విషయం ఏంటంటే షి ఈజ్ ది మోస్ట్ ఎక్స్

కాల్‌గాళ్ ఇన్ దిస్ సిటీ!'' గురిచూసి బాణం

డాయన.

''నో..నో.. యు ఆర్ మిస్టేకెన్. అలా నీరజ

కాల్‌గర్ల్‌గా అవతారమెత్తింది నేను...పల్లవిని.''

''ఈజిట్ స్ట్రేంజ్!'' ఆశ్చర్యం వ్యక్తం చేసినట్లు

చాడాయన.

''నాకు అర్జున్ అంటేనే ప్రేమ. అందుకే నీరజ

నటించి, ఆమెపై అతనికి మనసు విరిగేలా చేసి

తిప్పుకున్నాను. నౌ హి ఈజ్ మైన్!''

అక్కడిక ఒక్కక్షణం కూడా ఉండలేక డోర్ తీసుకుని బైటికొచ్చేసాడు అర్జున్. నీళ్ళు నిండిన కళ్లతో నిలబడి వున్న అర్జున్‌ని సమీపించి భుజంపై చేయివేసి

వెంట నడిపించాడు మురళి.

''నీరజ ఎందుకలా ప్రవర్తిస్తోంది మురళీ! నీరజ

మైంది?'' దుఃఖంతో పూడుకుపోతున్న గొంతుతో

గాడు.

''ఆమె ఓ చిత్రమైన మానసిక సమస్యతో బాధపడ్తోంది అర్జున్. ఆ సమస్య పేరు ఎమ్.పి.డి. అంటే మల్టిపుల్ పర్సనాలిటీ డిజార్డర్. ఒకే వ్యక్తిలో

పూర్తిగా విరుద్ధమైన మనస్తత్వం కలిగిన మరో పర్సనాలిటీ, అంటే మరో వ్యక్తి దాగి ఉండే విచిత్రమైన

స్థితి అది. సైకియాట్రిక్ లిటరేచర్‌లో ఈ వ్యాధికి రెండువందల ఏళ్ళ చరిత్ర వుంది.

చిన్నతనంలో జరిగిన ఓ దుర్ఘటన లేదా ఓ చేదు అనుభవానికి గురైన వ్యక్తిలో ఇలాంటి స్ప్లిట్ పర్సనాలిటీ పుట్టుకొచ్చే అవకాశం వుంది. ఆ సంఘటన తాలూకు భయాల్ని, బాధను తట్టుకోలేని వ్యక్తి మనసులో ముద్ర వేసుకున్న వాస్తవం, ఓ డిఫరెంట్ పర్సనాలిటీ లేదా ఆల్టర్‌గా రూపుదిద్దుకుని బైట పడుతుంది. ఆ సంఘటనను ఎదుర్కొనే మానసిక శక్తిలేని వ్యక్తిలో ఇలాంటి రివర్స్ పర్సనాలిటీ జీవం పోసుకుని పూర్తిగా భిన్నమైన మనస్తత్వంతో నడుచుకుంటుంది. ఇలా పుట్టిన ఆల్టర్స్ నడవడికల్లో చాలా తేడాలుంటాయి. కొన్ని అతి తెలివిగా, మరికొన్ని తెలివి తక్కువగా, మంచివాళ్లల్లో దుర్మార్గపు ఆల్టర్, దుర్మార్గుల్లో మంచిగా వ్యవహారించే ఆల్టర్.. ఇలా! మరో చిత్రమైన విషయం ఏమిటంటే ఆల్టర్స్ ప్రవర్తన, అసలు వ్యక్తి

పూర్తి భిన్నంగా వుంటుంది. ఇలాంటి ఆల్టర్స్ డజన్ల కొద్దీ కలిగిన వ్యక్తులు కూడా ఉంటారంటే ఆశ్చర్యంగా అనిపించవచ్చు. ప్రపంచ జనాభాలో ఒక శాతం ప్రజలు ఈ ఎమ్.పి.డితో బాధపడుతున్నారని విశ్లేష కుల అంచనా!''

''మరి ఈ వ్యాధికి ట్రీట్మెంట్?''

''సైకియాట్రిక్ హాస్పిటల్స్‌లో ట్రీట్మెంట్ పొందు తున్న ఇరవై శాతం మంది ఈ వ్యాధి పీడితులే. ఈ వ్యాధిని ఓ సైకలాజికల్ డిఫెక్ట్‌గా గుర్తించి, ఆ రోగిని హాస్పిటల్‌కు తెస్తున్నది చదువుకున్న అతి కొద్దిమందే. ఇక చదువురానివాళ్ళ సంగతి వేరే చెప్పేదేముంది? దెయ్యం పట్టిందనే మూఢ నమ్మకంతో భూతవైద్యులు, దొంగ బాబాల చుట్టూ రోగులను తిప్పుతూ వారి జీవితాలను నాశనం చేస్తున్నారు. ఈ వ్యాధితో బాధపడుతున్న రోగికి కూడా తాను మానసిక సమస్యతో బాధపడుతున్నానని, తనలో మరో పర్సనాలిటీ దాగి ఉందనే సంగతి తెలియదు. ఆ ఆల్టర్ కంట్రోల్లో వున్నంతకాలం, అసలు వ్యక్తి జ్ఞాపకశక్తిని కోల్పోవడంతోపాటు కాలాన్ని కూడా మిస్ అవుతాడు. ఇలా ఆల్టర్ కొన్ని గంటలు, రోజులు, కొన్ని నెలలు కూడా అసలు వ్యక్తిని కంట్రోల్ చేసి మనగలుగుతాయి. ఇదే నీరజ విషయంలో కూడా జరిగింది.

నీరజలో పుట్టిన పల్లవి ఆల్టర్, ఫ్రెండ్ పెళ్లికోసం బయల్దేరుతున్న నీరజలో పుట్టింది మొదలు, మనల్ని రెస్టారెంట్‌లో కలిసేవరకూ, అంటే నెలరోజులపాటు కొనసాగింది. ఆ నెలరోజుల కాలాన్ని మిస్ అవడంతోపాటు తన జ్ఞాపకశక్తినీ కోల్పోయిన నీరజ హిప్నాటిక్ స్టేజ్‌లో సరైన సమాధానం చెప్పలేకపోతోంది.''

''అసలు నీరజలో ఇలాంటి ఆల్టర్ పుట్టడానికి కారణమేమై వుంటుంది?''

''ఆమె చిన్నతనంలో ఎవరిచేతనైనా బలాత్కారానికి గురి కావడమో, లేదా ఆమెపట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించి ఉండడమో కారణమై వుంటుందని నేను ఖచ్చితంగా చెప్పగలను. ప్రియురాలైనా నీతో సన్నిహితంగా వ్యవహరించలేకపోవడానికి, ఆమెలో పల్లవి ఆల్టర్ రూపుదిద్దుకోవడానికి కూడా కారణం అదే. తనను బలాత్కరించిన మగజాతిని తన అందంతో పడగొట్టి ఆమెతో సుఖానికి వెంపర్లాడేలా నీరజ చేయలేని ఆ పని, తాను చేసి మగాళ్ళపై పగ సాధించానని తృప్తి పడే పర్సనాలిటీ పల్లవిది. ఇకపోతే ఇక్కడ వచ్చిన చిక్కంతా పల్లవి కూడా నీతో గాఢంగా ప్రేమలో పడడంతో ప్రారంభమైంది. ఒకరకంగా ఆమె ప్రేమ నీరజను ఆ నరక కూపం నుండి తప్పించే సాధనంగా ఉపయోగపడి నీరజకే మేలు చేసింది.''

''అంటే?'' మురళి చెప్తున్నది పూర్తిగా అర్థం కాలేదు అర్జున్‌కి.

''నీరజలా పల్లవి నీతో ప్రేమలో పడకపోయి వుంటే, ఆమె పల్లవి అనే ఐడెంటిటీతో వున్న ఆమెలోని స్ప్లిట్ పర్సనాలిటీ జీవితమంతా ఒళ్ళమ్ముకుంటూనే గడిపి ఉండేది. నిన్ను ప్రేమించింది కాబట్టి, నీరజ నుండి నిన్ను దూరం చేయాలనుకుని నీతో పరిచయం పెంచుకుంది. అయితే పల్లవి చెప్పింది నమ్మకుండా నువ్వు ఎప్పటిలాగే నీరజను ప్రేమిస్తూ ఉండి వుంటే, ఈపాటికి నీరజ మనకి దక్కి ఉండేదికాదు.''

''అంటే?''

''పల్లవి నీరజను హత్య చేస్తుంది. నీకు అర్థమయ్యేలా చెప్పాలంటే, నీరజ ఆత్మహత్య చేసుకుంటుంది.''

''మైగాడ్!'' ఆశ్చర్యంతో నోరు తెరిచాడు.

''అందుకే.. ఆ ఘోరం జరిగేలోపే నీరజను రక్షించుకోవాలనే ప్రయత్నంలో నీకు చెప్పకుండా నా సీనియర్స్‌తో కలసి ఇదంతా ఏర్పాటు చేసాను'' చెప్పడం ముగించి ఊపిరి పీల్చుకున్నాడు మురళి.

అనుమానం తీరిన అర్జున్ ముఖం మబ్బులు వీడిన ఆకాశంలా నిర్మలమైంది. ప్రియురాలిని ప్రమాదం నుండి రక్షించిన కృతజ్ఞతతో స్నేహితుడిని గుండెలకు హత్తుకున్నాడు.

• • •

సరిగ్గా ఆరేళ్ళ తరువాత...

హాస్పిటల్‌లో పూర్తిగా కోలుకున్న నీరజ ఇకనుండి కొత్త జీవితం ప్రారంభించవచ్చనే శుభవార్తని డిక్లేర్ చేసారు డాక్టర్లు.

కారు తాళాలు చేతిలోకి తీసుకున్న అర్జున్ మౌనంగా కారు వైపు నడవడంతో స్నేహితుడిని అనుసరించాడు మురళి.

కారు మెత్తగా స్పీడందుకుంది. ఇద్దరి మధ్యా పరుచుకున్న నిశ్శబ్దాన్ని భగ్నం చేస్తూ మాట్లాడాడు మురళి.


''పల్లవిగా ఆమె గడిపిన జీవితం గురించి తెలిసిన నీరజ ఆప్తులు అందరూ ఆమెని వెలివేసారు. ట్రీట్మెంట్‌లో వున్నంతకాలం ఆమెని చూడడానికి అయినవాళ్ళెవరూ ఎప్పుడూ రాలేదు. డిశ్చార్జ్ అయి బైటికొచ్చిన నీరజ భవిష్యత్తు ఊహించుకుంటేనే బాధగా వుంది. ప్రపంచమంతా ఆమెను అప్పటి పల్లవిలాగే చేరదీస్తే ఇక ఆమె జీవితం...!''

''ఆమెలోని పల్లవి చనిపోయింది మురళీ!'' అప్పటిదాకా మౌనంగా వున్న అర్జున్ మొదటిసారి నోరు విప్పాడు. ''ఆమెతోనే ఆమె గతం అంతమైంది. ఇప్పుడు నీరజలో, ఒకప్పటి అమాయకత్వం నిండిన నీరజ మాత్రమే వుంది. ఆ నీరజ ఎప్పటికీ నా నీరజే! పద, వెళ్లి తీసుకొద్దాం!''

హాస్పిటల్ ముందు ఆగిన కారు దిగి, మురళితో చేయి కలిపాడు అర్జున్.

❋

## సమ్మర్ హెయిర్



సల్మాన్‌ఖాన్ ఈమధ్య హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించుకొచ్చాడని కొద్దిమందికి మాత్రమే తెలుసు. అయితే మేకప్‌మేన్‌ని తన జుట్టుని మాత్రం ముట్టుకోనివ్వడం లేదుట ఎంత ఇలా చేస్తే మాత్రం ఇలాంటి విషయాలు దాగుతాయా ఏమిటి? సల్మాన్ గారూ! వయసుని దాచుకోవడం ఎవరి తరమూ కాదు. కావాలంటే ఐస్‌ని అడగండి.

## బాబోయ్ దివ్యవాణి!

'శ్రీరస్తూ...శుభమస్తూ.. శ్రీకారం చుట్టుకుంద్రి పెళ్లిపుస్తకం...' అంటూ నటించేసిన బాపూ బొమ్మ దివ్యవాణి ఎలా అయిపోయిందో చూసారా! కలవారి కోడలు సీరియల్‌లో నటిస్తున్న దివ్యవాణిని చూసి ఈమేనా ఆనాటి బాపూ బొమ్మ అని ముక్కున వేలేసుకుంటున్నారు జనాలు.

\- ప్రియ

